తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 121 | గురువారం ఏప్రిల్ 17 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల -5


బంధం బలంగా ఉండాలంటే.. ఒంటరితనం రావద్దు

మిగతాది 8లో

ఇదండీ..కబురు..



నా పెళ్లినాటికి తాళిబొట్టు కూడా కొనలేం నాన్నగారు.. కష్టమైనా ఇప్పుడే కొనేయండి!



## జపాన్ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 16

వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. అక్కడి భారత రాయబారి శింబు జార్జ్.. సీఎం, అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు.సీఎం రేవంత్‌రెడ్డి.. గురువారం టోక్యోలోని సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ.. జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశం కానున్నారు. సాయంత్రం తొషిబా ఫ్యాక్టరీని రాష్ట్ర బృందం సందర్శించనుంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం జపాన్ చేరుకోనున్నారు.

## సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: కేటీఆర్

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 16



కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. మే 15 వరకు స్టేటస్ కో పొడిగిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు."పర్యావరణాన్ని పునరుద్ధరించాలని చెప్పిన సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికైనా జ్ఞానోదయం కలుగుతుందని ఆశిస్తున్నాం. సీఎం రేవంత్‌రెడ్డి రూ.10వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతున్నారు" అని కేటీఆర్ పేర్కొన్నారు.



2 లో

## వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

- చీడపీడలు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 16

వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిఘా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక

## కేసులకు భయపడేది లేదు..

నేషనల్ హెరాల్డ్ లో తప్పేం జరగలేదు: మహేశ్ కుమార్ గౌడ్

- దొంగ కేసులు కోర్టులో వీగిపోతాయ్
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- ఈడీ ఆఫీసు వద్ద ఆందోళన



2 లో

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 16

మోదీ ప్రభుత్వం సోనియా, రాహుల్ గాంధీలపై తప్పుడు కేసులు నమోదు చేసిందని, అవన్నీ కోర్టులో వీగిపోతాయని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో సోనియా, రాహుల్ పై ఈడీ చార్జిషీట్ కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ..

## బెదిరింపులు.. మోసం.. వారికి కొత్త కాదు

కబురు న్యూస్,జగిత్యాల,ఏప్రిల్ 16

కాంగ్రెస్ వాళ్లకు బెదిరింపులు.. మోసం కొత్త కాదని.. తెలంగాణ ఇస్తానని చెప్పి 2004లో మోసం చేసిన కాంగ్రెస్... ఇప్పుడు మళ్లీ ప్రజలను మోసం చేస్తోందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. జగిత్యాలలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ, ఉచిత బస్సు అంటూ. మహిళల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ దెబ్బతీస్తోంది. ఉచిత బస్సు సౌకర్యాన్ని ఇచ్చి బస్సుల సంఖ్య పెంచకపోవడం వల్ల సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు.కళ్యాణలక్ష్మీ పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఒక బస్సు ఇచ్చి.. బంగారాన్ని తుస్సుమనిపించారు. రుణ మాఫీ, రైతు భరోసా 50 శాతం మందికి ఇంకా రానేలేదు. గ్రామగ్రామాన కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలి. బీజేపీ మోసపూరిత విధానాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పసుపు బోర్డును తూతూమంత్రంగా ఏర్పాటు చేశారే కానీ.. చట్టబద్ధత కల్పించలేదు. దాంతో పసుపు బోర్డుకు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.



మిగతాది 2లో

## తెలంగాణలో ఎకోరేస్ ఎనర్జీ సంస్థ రూ.27వేల కోట్లు పెట్టుబడులు

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 16



తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీజీ రెడ్కో)తో ఎకోరేస్ ఎనర్జీ, జీపీఆర్ఎస్ ఆర్య సంస్థలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు ఎంవోయూలపై సంతకాలు చేశారు. రూ.27వేల కోట్లతో 5,600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఎకోరేస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. రూ. 2వేల కోట్లతో 15 జిల్లాల్లో బయోగ్యాస్ ప్రాజెక్టులకు జీపీఆర్ఎస్ ఆర్య ఒప్పందం చేసుకుంది.

02

## స్మితా సబర్వాల్ పోస్టుపై చట్టప్రకారం ముందుకెళ్తాం - మంత్రి శ్రీధర్‌బాబు

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 16



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోరు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు."నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తాం. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణం. భాజపా, భారాస కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నాం. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

కబురు న్యూస్,దిల్లీఏప్రిల్ 16



2 లో

హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు లో బుధవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది.

## ఇచ్చోడ ప్రభుత్వ పాఠశాలలో విష ప్రయోగం ఘటన.. నిందితుడు అరెస్టు

కబురు న్యూస్,ఇచ్చోడ,ఏప్రిల్ 16



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని ప్రభుత్వ పాఠశాల వంట గదిలోని నీటిలో పురుగుల మందు కలిపిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబ కలహాల కారణంగానే నిందితుడు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు.

మిగతాద్ది 2 లో

## గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్.. CBI విచారణ చేయించాలి:



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 16

గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్ జరిగిందని బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మొత్తం 21,093 మంది మెయిన్స్ పరీక్ష రాస్తే.. 21,103 మందికి ఫలితాలు ఎలా ఇచ్చారు..? ఆ 10 మంది అదనంగా ఎలా వచ్చారని ప్రశ్నించారు. పరీక్ష రాసిన వాళ్ళకంటే ఎక్కువ మందికి రిజల్ట్ ఇస్తారని నిలదీశారు. ఉర్దూ మీడియంలో మొదటగా 9 మంది అని చెప్పి.. తర్వాత 10 అంటున్నారు.. ఒక్కరు ఎలా పెరిగారని క్వశ్చన్ చేశారు.

2 లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# చోక్సీ కథ కంచికేనా!



ప్రపంచంలో మనుషుల్ని అమెరికన్ వ్యంగ్య రచయిత జార్జి ప్రెంటిస్ మూడు రకాలుగా విభజించాడు - కలవారు, లేనివారు, అప్పులు చెల్లించనివారు. కానీ ఆయన గమనించి వుండకపోవచ్చు గానీ... మన దేశంలో ఇంకోరకం ఘరానా మనుషులున్నారు- కేవలం ఎగ్గొట్టడానికే అప్పులు చేసే వారు! పైగా అందుకోసం ప్రభుత్వరంగ బ్యాంకుల్ని మాత్రమే ఎంచుకునేవారు!! ఆ బాపతు మోసగాళ్లలో అగ్రభాగానవున్న మెహుల్ చోక్సీ ఏడేళ్ల తర్వాత బెల్జియంలో పట్టుబడ్డాడు. ఆయనగారు దొరకడం ఇది మొదటిసారేమీ కాదు. 2021 మే నెలలో వెస్టిండీస్‌కు దగ్గర్లో కరీబియన్ సముద్ర ప్రాంత ద్వీప దేశమైన యాంటీగాలో మన సీబీఐ బృందం అరెస్టు చేసింది. అప్పటికే చోక్సీ ఆ దేశ పౌరసత్వం తీసుకోవటం, యాంటీగాతో మనకు నేరస్తుల మార్పిడి ఒప్పందం లేకపోవటం పర్యవ సానంగా విడుదల చేయక తప్పలేదు. తనకొచ్చిన ప్రాణాంతక వ్యాధికి చికిత్స కోసం బెల్జియం రావటంవల్లా, ఆ దేశంతో మనకు నేరస్తుల మార్పిడి ఒప్పందం ఉండటంవల్లా ఎట్టకేలకు అరెస్టయ్యాడు. మన బ్యాంకులు సాధారణ రైతులు, మధ్యతరగతి ప్రజానీకం అప్పుకోసం వస్తే సవాలక్ష యక్ష ప్రశ్నలతో వేధిస్తాయి. అనుమానాస్పద వ్యక్తుల్ని చూసినట్టు చూస్తాయి. కానీ మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ, విజయ్ మాల్యావంటి మోసగాళ్లకు రెడ్‌కార్పెట్ పరుస్తాయి. అడిగిందే తడవు ఉన్నదంతా ఊడ్చిపెట్టి ఇవ్వడానికి సిద్ధపడిపోతాయి. మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ ఇద్దరూ బంధువులు మాత్రమే కాదు... జంట కేటుగాళ్లు. వీరిద్దరూ ఎంత లాఘవంగా పంజాబ్ నేషనల్ బ్యాంకును దోచారంటే- 2011లో మోసాలు మొదలెడితే దాన్ని ఆనవాలు కట్టడం 2018 వరకూ బ్యాంకు సిబ్బందికి సాధ్యమే కాలేదు. ఇది బ్యాంకుల చేతగానితనం అనుకోవాలా, ఉన్నతస్థాయిలో పనిచేసే వారి చేతివాటం అనుకోవాలా? లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్‌ఓయూ)ల్ని బ్యాంకునుంచి అపహరించి రూ. 13,500 కోట్లు కొట్టేశారంటే బ్యాంకు ఉన్నతాధికారగణం నిద్రపోయినట్టా, నిద్ర నటించినట్టా? ఈ ఎల్‌ఓయూలతో ఇద్దరూ విదేశీ ప్రైవేటు, ప్రభుత్వ రంగ బ్యాంకులనుంచి వేల కోట్ల రూపాయలు కొట్టేశారు. ఎల్‌ఓయూలను ఆమోదించేముందు వాటిని జారీచేసిన ప్రధాన బ్యాంకును సంప్రదించటం తప్పనిసరి. అదేం జరగలేదు సరిగదా బ్యాంకు అంతర్గత ఆడిట్‌లో సైతం ఇది లెక్కకు రాకుండా చూసుకోవటం వీరిద్దరి ప్రత్యేకత! మోసం బయటపడినప్పుడు పంజాబ్ నేషనల్ బ్యాంకుకు పోయిన సొమ్మెంత అన్న స్పృహ కూడా లేదు. మొదట రూ. 11,000 కోట్లని నిర్ధారణ చేయగా, తవ్వినకొద్దీ బయటపడుతూ అది పాపం పెరిగినట్టు పెరిగి చివరకు రూ. 13,500 కోట్ల దగ్గర ఆగింది. కనీసం అప్పనంగా కొట్టేసిన డబ్బుతో 'అధికారికంగా' ఉన్న బాకీలో కాస్తయినా తీర్చుదామని వారనుకోలేదు. ఎల్‌ఓయూ ద్వారా తీసుకునే అప్పును మూణ్ణెల్లలో తీర్చేయాలి. కొనసాగించదల్చుకుంటే దానిపై వడ్డీ ఉంటుంది. కానీ అప్పిచ్చిన బ్యాంకులు కనీసం వడ్డీ వసూలుకు కూడా ప్రయత్నించలేదు.అయినా బ్యాంకులు మేల్కొన్నాయా? నిరర్థక ఆస్తుల(ఎన్‌పీఏ) చిట్టా గమనిస్తే పెద్దగా సంతో షించాల్సింది కనబడదు. 2019లో రూ. 7.3 లక్షల కోట్ల మేర ఉన్న ప్రభుత్వ బ్యాంకుల ఎన్‌పీఏలు నిరుడు రూ. 3.4 లక్షల కోట్లకు తగ్గాయి. కానీ ఇంకా మొండి బకాయిలు రూ. 3.9 లక్షల కోట్లు న్నాయి. ఎగవేతదారులకు రాజకీయ ప్రాపకం దొరకటం, అది బ్యాంకులకు సమస్యగా మారటం ఇందుకు కారణం కావొచ్చు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక తెలుగు దేశం నుంచి ఆ పంచన చేరిన ఇద్దరు నాయకులు ఎగవేతదారులే. అందులో ఒకరు కేంద్రమంత్రి పదవి కూడా వెలగబెట్టారు. ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యారు. మరొకరు ఎంపీ. నిజంగా బ్యాంకులు తమ బకాయిలు రాబట్టుకోవటానికి ప్రయత్నించినా పెద్దగా ఫలితం వుండదు.చోక్సీ సంగతే తీసు కుంటే పరారయ్యాక అతగాడి దుకాణాన్ని సీజ్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్కడ రూ. 5,000 కోట్ల కిమ్మత్తు చేసే వజ్రాలున్నాయని ప్రకటించింది. తీరా వాటిని లెబోరేటరీల్లో పరీక్షిస్తే అన్నీ నకిలీ వని తేలింది. ఇతరేతర స్థిరాస్తులు రూ. 2,500 కోట్లుగా తేల్చారు. కానీ కొట్టేసిన సొమ్ముతో పోలిస్తే, దానికి ఇప్పటివరకూ అయిన వడ్డీ కూడా జతచేస్తే అది ఏ మూలకు? థాయ్‌లాండ్, దుబాయ్, జపాన్, అమెరికాల్లో చోక్సీకున్న ఆస్తుల విలువ దాదాపు వంద కోట్లని చెబుతున్నారు. చోక్సీ అరెస్టు మన ప్రభుత్వ దౌత్య విజయమని, దేశం గర్వించదగ్గదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ చెబుతున్నారుగానీ అంతగా సంతోషించదగ్గదేమీ లేదు. ఎందుకంటే, చోక్సీ తోడుదొంగ నీరవ్ మోదీ 2019లో లండన్‌లో అరెస్టుకాగా ఇప్పటికీ అక్కడి న్యాయస్థానాల్లో తనను భారత్‌కు అప్పగించొద్దంటూ పిటిషన్ల మీద పిటిషన్లు వేస్తున్నాడు. ఈ వరస ఎన్నాళ్లు కొనసాగుతుందో తెలియదు. బెల్జియం న్యాయస్థానాలు సైతం చోక్సీ అప్పగింతపై ఓ పట్టాన నిర్ణయం తీసుకోవు.మానవ హక్కుల ఉల్లంఘన, నిర్బంధంలో చిత్రహింసలు వగైరా కారణాలు చూపుతూ ఏళ్ల తరబడి కాలక్షేపం చేయగలడు. బ్యాంకులకు రూ. 9,000 కోట్లు ఎగ్గొట్టి పరారైన విజయ్ మాల్యా కేసు గతీ అంతే. 2017లో అరెస్టయ్యాక బెయిల్‌పై విడుదలై ఇప్పటికీ తనను భారత్ పంపకుండా న్యాయస్థానాల్లో అడ్డుకుంటున్నాడు. వీరందరినీ వెనక్కి తీసుకొచ్చి శిక్షపడేలా చూస్తే పోగొట్టుకున్న డబ్బు రాకపోయినా కనీసం అలాంటి మోసగాళ్లకు అదొక హెచ్చరికగా ఉంటుంది. కానీ అది కూడా అత్యాశేనని జరుగుతున్న పరిణామాలు చెబుతున్నాయి.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి
చెట్లు కొట్టేసే ముందు 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. అనుమతులతోనే ఆ భూముల్లో జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ తెలిపారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని.. దాని ప్రకారం ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ చెప్పారు. అనుమతులు తీసుకోకుండా చెట్లు కొట్టివేసినట్లు తేలితే సీఎస్ సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. 1996 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించినా చూస్తూ ఊరుకోబోమన్నారు.రూ.10వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని సీఈసీ నివేదికలో చెప్పిందని అమికస్ క్యూరీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములను మార్టిగేజ్ చేశారా.. అమ్ముకున్నారా? అనేది తమకు అనవసరమని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. చెట్లు కొట్టివేసే ముందు అనుమతి ఉందా? లేదా? అనేది మాత్రమే ముఖ్యమని చెప్పారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి.. ఆ తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి తదితర వివరాలను అభిషేక్ మను సింఘ్వీ వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశించింది. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేసింది.

## బెదిరింపులు.. మోసం.. వారికి కొత్త కాదు

మొదటిపేజీ తరువాయి
పసుపు ధరలు పడిపోతే బోర్డు నుంచి డబ్బులు ఇస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ చెప్పారు. మరి పసుపు ధరలు పడిపోతే బోర్డు నుంచి రైతులకు డబ్బులు ఇచ్చారా?" అంటూ కవిత ప్రశ్నించారు.రెండు కోట్ల ఉద్యోగాలు, బోర్డుకు చట్టబద్ధత, మనిషికి 15 లక్షలు ఏమయ్యాయని అడిగితే ఎంపీ అర్వింద్ పిచ్చి మాటలు మాట్లాడుతారు. అంతకు మించి ప్రజలకు పనికి వచ్చే మాటలు మాట్లాడిన దాఖలాలు లేవు. రాష్ట్రం నుంచి 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు.. అయినా కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు 8 రూపాయలు కూడా ఇవ్వలేదు. 8ం8 = పెద్ద గుండు సున్నా. తెలంగాణాను కాపాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమే, గులాబీ జెండానే. రజతోత్సవం గుజాబీ పండుగ మాత్రమే కాదు.. ఇది తెలంగాణ పండుగ. తెలంగాణా ప్రజలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్" అని కవిత చెప్పుకొచ్చారు.

"బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం వల్లనే 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, ఎంపీ అర్వింద్ కలిసిమెలసి ఢిల్లీతో తిరుగుతున్న వార్తను టీవీల్లో చూశాను. సంజయ్ బీజేపీలో చేరారా లేదా కాంగ్రెస్‌లో చేరారా అన్న అనుమానం వచ్చింది. సంజయ్ ఒకసారి సీఎం రేవంత్ రెడ్డితో... మరొకసారి బీజేపీ వాళ్లతో కనిపిస్తారు. ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో తెలియక ప్రజల్లో అయోమయం నెలకొంది. జగిత్యాలకు నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే సంజయ్ విఫలం. ఎమ్మెల్యే సంజయ్‌ని గ్రామ గ్రామానా నిలదీయాలి" అని కవిత పేర్కొన్నారు.

## ఇచ్చోడ ప్రభుత్వ పాఠశాలలో విష ప్రయోగం ఘటన.. నిందితుడు అరెస్టు

మొదటిపేజీ తరువాయి
ఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ నెల 13, 14వ తేదీల్లో సెలవు కావడంతో ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మూసివేశారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చి చూసేసరికి స్కూల్ వంటగదికి వేసిన తాళం పగలగొట్టి ఉండటాన్ని అక్కడి ఉపాధ్యాయురాలు, సిబ్బంది గమనించారు. వంటగదిలో ఉన్న ఒక బకెట్‌లో నీరు తెలుపు రంగులో ఉండటాన్ని వారు గమనించారు. అక్కడి పాత్రలను చూసి అనుమానం వచ్చిన టీచర్ ప్రతిభ.. వెంటనే గ్రామ సర్పంచి, స్థానిక పెద్దలకు సమాచారం ఇచ్చారు. వారు పాఠశాలకు వచ్చి పరిశీలించగా.. నీటిలో పురుగుల మందు కలిపినట్లు గుర్తించారు. ఉపాధ్యాయురాలు ప్రతిభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఇచ్చోడ సీఐ భీమేశ్ పాఠశాలను పరిశీలించి వివరాలు సేకరించారు. ధర్మపురికి చెందిన వ్యక్తిపై అనుమానంతో ఆ దిశగా దర్యాప్తు చేశారు.

ధర్మపురి గ్రామానికి చెందిన సోయం కిస్టును పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. తానే పురుగుల మందు కలిపినట్లు అంగీకరించాడు. నిర్మల్‌లో ఉన్న తన సోదరుడి ఇంటి నుంచి పురుగుల మందు తీసుకొచ్చి.. పాఠశాల వంట గది తాళాన్ని పగలగొట్టి నీటిలో కలిపినట్లు అంగీకరించాడు. కుటుంబ కలహాల కారణంగా గత కొంతకాలంగా నిందితుడు మానసికంగా ఇబ్బందిపడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించాం. తన ఇంట్లో వారిపై ఉన్న కోపంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. నిందితుడిని అరెస్టు చేశాం. 329(4), 324(6), 331(8), 332 BNS సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం" అని ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటన వల్ల పాఠశాల విద్యార్థులకు ఎలాంటి అపాయం జరగలేదని ఎస్పీ తెలిపారు.

## తెలంగాణలో ఎకోరేస్ ఎనర్జీ సంస్థ రూ.27వేల కోట్లు పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి
అంతకుముందు బ్యాంకర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని సాధారణ సంక్షేమ పథకంగా చూడొద్దని బ్యాంకర్లను కోరారు. మానవీయ దృష్టితో రూపొందించిన ఈ పథకానికి సహకరించాలన్నారు. రాజీవ్ యువ వికాసం.. రాష్ట్రంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచిపోతుందన్నారు.

"కొలువుల కోసం కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పదేళ్లుగా నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదు. ఓ వైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూనే.. నిరుద్యోగుల కోసం స్వయం ఉపాధి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థికంగా, సామాజికంగా యువతకు సహాయపడేందుకు బ్యాంకర్లు సహకరించాలి. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తుంది.. బ్యాంకర్లు రూ. 1,600 కోట్లు లింకేజీ ఇచ్చేందుకు ముందుకు రావాలి" అని కోరారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ వాటా విడుదల కాగానే.. బ్యాంకర్లు లింకేజీ మొత్తాన్ని వెంటనే విడుదల చేసేలా చూడాలన్నారు.

## కేసులకు భయపడేది లేదు..

మొదటిపేజీ తరువాయి
తమ పత్రిక లో తమ పార్టీ డబ్బులు పెడితే మాని లాండరింగ్ కేసు పెట్టడం కుట్ర పూరితమని అన్నారు. నేషనల్ హెరాల్డ్ లో ఎలాంటి తప్పు జరగలేదని అన్నారు. మసిపూసి మారేడు కాయ చేయాలని బీజేపీ చూస్తోందని అన్నారు. మనీ ల్యాండరింగ్ కేసులు 90% ప్రతిపక్ష నేతల మీదే నమోదవుతున్నాయని ఆరోపించారు. ఈడీ అధికారులు స్వయం ప్రతిపత్తిని మర్చిపోయి పనిచేస్తున్నారని అన్నారు. కులం, మతం పేరుతో, ఈడీ, సీబీలను ఉపయోగించుకొని మోదీ సర్కారు రాజకీయం చేస్తోందని అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని మోదీ భయపడుతున్నారని అన్నారు. అందుకే దొంగ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. అవన్నీ కోర్టులో వీగిపోతాయని చెప్పారు.

## గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్.. CBI విచారణ చేయించాలి:

మొదటిపేజీ తరువాయి
యూపీఎస్సీలో ప్రిలిమ్స్ కు, మెయిన్స్ కు ఒకేటే హాట్ టికెట్ ఉంటుందని.. మరీ ఇక్కడ ప్రిలిమ్స్, మెయిన్స్ కు ఎందుకు వేర్వేరుగా హాల్ టికెట్ నెంబర్లు ఇచ్చారన్నారు. కమిషన్లు తీసుకోని ఫలితాలు ఇచ్చారని ఆరోపించారు. 438 సిరీస్?లో ఉన్న వారందరికీ ఒకే మార్కులు ఎలా వస్తాయన్నారు. కాంగ్రెస్ నేత రాములు నాయక్ కోడలికి మల్టీ జోన్?లో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. తన కోడలు పరీక్షల కోసం 18 గంటలు చదివిందని రాములు నాయక్ చెప్పారు. ఆయన కోడలు మాత్రం రోజు 5 గంటలు చదివానని చెప్పింది. ఇద్దరిలో ఎవరు చెప్పేది నిజమని ప్రశ్నించారు. కోటి ఉమెన్స్ కాలేజ్?లో అమ్మాయిలు మాత్రమే పరీక్షా రాశారని.. ఈ సెంటర్లో పక్కా స్కామ్ జరిగిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఫెయిల్ అయ్యిందని.. స్కాములు చేస్తోందని అన్నారు. గ్రూప్ 1 అవకతవకలపై కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. బీజేపీకి నిరుద్యోగుల మీద ప్రేమ ఉంటే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డితో లాలూచీ పడ్డారని.. అందుకే సైలెంట్ గా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. గ్రూప్ 1 అవకతవకలపై జ్యూడిషియల్, సీబీఐ విచారణ జరిపాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1ను రద్దు చేయాలన్నారు.

## అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

**- స్వీయ బిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన**
**- విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి**

అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు- చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్ధతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు- చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

## వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

మొదటిపేజీ తరువాయి
కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ఞాష।ప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ।షశ ఔసి।-ష స।సష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

## ఉర్దూ దేశీయ భాషే

సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది.

# అప్పుల భారం ఉన్నా.. వాగ్దానాలను అమలు చేస్తున్నాం











- మంత్రి జూపల్లి కృష్ణారావు...
- కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ...

కబురు న్యూస్,నిజామాబాద్ ఆర్మూర్, ఏప్రిల్ 16 :
గత ప్రభుత్వ అసంబద్ధ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర ఎక్సైజ్,సాంస్కృతిక,పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్షేపించారు.అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తోందని అన్నారు.ఆర్మూర్ నియోజకవర్గంలోని లబ్దిదారులకు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో మంత్రి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ,స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే,గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు.అయినా కూడా ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల సాగు భూమి,నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల పెన్షన్ వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ.8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు,సంవత్సరానికి 70 వేల కోట్ల రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు.అప్పుల భారం వల్లనే షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇప్పటికిప్పుడు తులం బంగారం అందించలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు.అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మిగితా అన్ని హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ పై రూ.500 సబ్సిడీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంపు,సన్న ధాన్యానికి రూ.500 బోనస్,ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ,పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ నిబద్ధత,ప్రజాపాలనకు నిదర్శనమని గుర్తు చేశారు. ధరణి వల్ల ఇబ్బందులు పడ్డ రైతులకు భూభారతి చట్టాన్ని తెచ్చి సాంత్వన చేకూరుస్తున్నామని అన్నారు.21 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ,రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని అన్నారు.ప్రజలు వాస్తవాలను గుర్తించాలని,తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు.కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తమ ప్రభుత్వం,రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనుందని తెలిపారు.కాగా,షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేస్తూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపు వారికి చెక్కులు అందేలా ఏర్పాట్లు చేశామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.ఎవరు కూడా కార్యాలయాల చుట్టూ,అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఫోన్ కు చెక్కు మంజూరీ సమాచారం అందుతుందని సూచించారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,ఆర్మూర్ నియోజకవర్గంలోని 459 మంది కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున 4.59కోట్ల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు.ఎన్నికల నియమావళి అమలులో ఉండడం వల్ల చెక్కుల పంపిణీలో కొంత జాప్యం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా కౌంటర్లను నెలకొల్పి లబ్దిదారులకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,తహసీల్దార్ సత్యనారాయణ,స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన

జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద రూ.3 కోట్లతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ రావు దేశాయ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...



కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 16..
బోధన్ శాసనసభ్యులు పి.సుదర్శన్ రెడ్డి బుధవారం విఆర్ దేశాయ్ ను పరామర్శించారు. బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రావు దేశాయ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సునీత దేశాయ్ ల కుమారుడు ప్రీతం దేశాయ్ కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో పట్టణంలోని దేశాయ్ నివాసానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి దేశాయ్ కుటుంబాన్ని పరామర్శించారు. గడుగు గంగాధర్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు దాము, నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మంత్రి జూపల్లి







కబురు న్యూస్,నిజామాబాద్ ఆర్మూర్,ఏప్రిల్ 16 :
ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు లక్కారం తవ్వన్న,ఆయన ఉమ్మడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు.ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని,మీ లాంటి ఉమ్మడి కుటుంబాలను చూడటం,మీతో కలిసి భోజనం సంతోషంగా ఉందన్నారు.ఉమ్మడి కుటుంబాల వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ,పేద,సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు.గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని,సన్నబియ్యం మార్కెట్లో కొనుక్కుని తిరేవారన్నారు.ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అహ్మద్,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,డీఎస్ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి,ఇతర,అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## సిల్వర్ మెడల్ సాధించిన మహిళ సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 16 :
18వ ఆల్ ఇండియా పోలీస్ షూటింగ్ ( స్పోర్ట్స్ )ఛాంపియన్ షిప్ - 2024 జాతీయస్థాయిలో రైఫిల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన మహిళా సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి క్రీడలు మార్చి 24 నుండి 29 వరకు నిర్వహించారు.రైఫిల్ క్రీడల యందు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ నుండి కానిస్టేబుల్ మాధవి పాల్గొన్నారు.ఈ క్రీడలలో మాధవికి సిల్వర్ మెడల్ సాధించడంతో సిల్వర్ మెడల్,ప్రశంసా పత్రంను సీపీ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం పేరు నిలబెట్టడం ఎంతో సంతోషకరమైందని,ఇదేవిధంగా భవిష్యత్తులో ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ప్రాతినిధ్యం వహించి ఎన్నో మెడల్స్ సాధించి తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్క సిబ్బంది ఇదే స్ఫూర్తితో రానించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్(అడ్మిన్)తిరుపతి (వెల్ఫేర్)తదితరులు పాల్గొన్నారు.




## నగరంలో అల్ప్రాజోలం పట్టివేత

- మూడున్నర లక్షలు స్వాధీనం...
- నలుగురి అరెస్టు...
- రెండు కార్లు,ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం...
- వివరాలు వెల్లడించిన ట్రైనీ ఐపీఎస్ సాయికిరణ్...



కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 16 :
నిషేధిత మత్తు పదార్థమైన అల్ప్రాజోలం రవాణా చేస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ట్రైనీ ఐపీఎస్,ఇంచార్జి రూరల్ ఎస్ హెచ్ వో సాయికిరణ్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జి ఎస్ హెచ్ వో మాట్లాడుతూ,నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డులో నిర్మల్ జిల్లాకు చెందిన గంధం శ్రీనివాస్ గతంలో అల్ప్రాజోలం తీసుకువచ్చి నిజామాబాద్,నిర్మల్ జిల్లాలో సప్లయ్ చేసి అమ్మినట్లు గుర్తించామన్నారు.ఈ నెల 15న అర్ధరాత్రి ప్రాంతంలో తన కారులో అరకిలో అల్ప్రాజోలంతో గిరిరాజ్ కళాశాల రోడ్డులో ఉండగా విశ్వసనీయ సమాచారంతో పట్టుకున్నట్లు తెలిపారు.2 లక్షల విలువైన నిషేదిత మత్తు పదార్థాన్ని రాజస్థాన్ నుంచి కొనుగోలు చేసుకువచ్చి స్థానికంగా అమ్మకాలు చేస్తున్నాడని తెలిపారు.అప్పుడే మహబూబ్ నగర్ కు చెందిన బొట్లకుంట్ల కాటమయ్య గౌడ్,మలే అనిల్ గౌడ్, ఏడిగే శ్రీనివాస్ లకు అర కిలో అమ్మినట్లు అంగీకరించడంతో వారిని కూడా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు.వారి వద్ద నుంచి కిలో అల్ప్రాజోలంతో పాటు,మూడున్నర లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నలుగురి వద్ద నుంచి రెండు కార్లు,ఐదు సెల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు.నలుగురిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## మంత్రి జూపల్లిని కలిసిన సీపీ సాయిచైతన్య

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 16 :
జిల్లా పర్యటనకు వచ్చిన ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును పోలీస్ కమిషనర్ సాయిచైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రిని కలిసిన సీపీ ఆయనకు పూలమొక్కను అందజేశారు.



## ధాన్యం కొనుగోలు చేయాలి...

- తహసీల్దార్ ను కోరిన సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు,రైతులు..



కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 16..
బోధన్ సొసైటీ పరిధిలో వరి ధాన్యం కొనుగోలులో సొసైటీ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ బోధన్ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విఠల్ ను సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు రైతులతో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు నెలరోజులు నుంచి వరికోతలు కోసి ధాన్యాన్ని పంట పొలాల్లో ఆరబెట్టిన కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. అకాల వర్షాలకు పంట ఎక్కడ దెబ్బతింటుందోనని రైతులు దిగులు చెందుతున్నారని వాపోయారు. లారీల, హమాలీల కొరత తీవ్రంగా ఉందని సొసైటీ అధికారులు సమస్య పరిష్కరించడంలో తగిన శ్రద్ధ చూపడంలేదన్నారు. కావున వరి ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి కొనుగోలును వేగవంతం చేసి రైతులు నష్ట పోకుండా చూడాలని తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతులు బండారి గంగాధర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించాలి

- తాగునీటి సరఫరా,సన్న బియ్యం పంపిణీపై ప్రత్యేక దృష్టి...
- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక...
- సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి...
- జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి జూపల్లి...
- ప్రభుత్వ కార్యక్రమాలు,పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం...
- పాల్గొన్న ఎమ్మెల్యేలు...







**నిజామాబాద్, ఏప్రిల్ 16 :** ఇందిరమ్మ ప్రజా పాలనతో కూడిన తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. సన్న బియ్యం పంపిణీ,తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలు తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు,సంక్షేమ పథకాల ప్రగతి గురించి మంత్రి దృష్టికి తెచ్చారు.వ్యవసాయం,తాగునీటి సరఫరా,మార్కెటింగ్,పౌర సరఫరాలు,హౌసింగ్,భూభారతి తదితర శాఖల అమలు తీరుపై మంత్రి సమగ్ర చర్చ జరిపారు.ప్రస్తుత వేసవిలో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు.స్థానికంగా నీటి వనరులు లేని ప్రాంతాల్లో బోరుబావులు అద్దెకు తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలలో,ట్యాంకర్ల ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు.అధికారులు వాస్తవ నివేదికలు ఇవ్వాలని,తాము క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతామని, ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాను పక్కగా పర్యవేక్షిస్తూ,సంబంధిత నీటి పథకాల నిర్వహణ జరుపుతున్న ఏజెన్సీలకు పక్కగా లెక్కింపులతోనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాటర్ గ్రిడ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో వ్యక్తికి ప్రతీరోజూ కనీసం వంద లీటర్లు,పట్టణ ప్రాంతాల్లో 150 లీటర్ల చొప్పున నీటి సరఫరా జరగాలన్నారు.ఆర్మూర్ పట్టణానికి అమృత్ పథకం కింద 43 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని,తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కాగా,రోడ్డు నిర్మాణాలు,మరమ్మతు పనులు సక్రమంగా చేపట్టకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే కాంట్రాక్టర్లను విచారణ జరిపి బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి జూపల్లి కలెక్టర్ కు సూచించారు.పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ,జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతోందని,నిజామాబాద్ జిల్లా నుండి ఆదిలాబాద్,మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ తదితర జిల్లాలకు సన్న బియ్యం సరఫరా చేస్తుండడం అభినందనీయం అని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు.ఇదే ఒరవడిని కొనసాగిస్తూ,జిల్లాను ఆదర్శంగా నిలపాలని సూచించారు.కాగా, జిల్లాలో యాసంగిలో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా కాగా,వాటిలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేలా ప్రణాళికలు రూపొందించామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. మొత్తం 690 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే 426 కేంద్రాల ద్వారా రూ. 562 కోట్ల విలువ చేసే 2.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం అయిన వెంటనే రైతులకు పూర్తి వివరాలతో రసీదులు అందించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. తాగునీటి సరఫరా, ధాన్యం అమ్మకం వంటి అంశాలలో ప్రజలకు, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా కృషి చేయాలని హితవు పలికారు.కాగా,ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని, ఎక్కడైనా అవినీతి అక్రమాలకు తావిస్తే రికవరీ చేయిస్తామని మంత్రి తేల్చి చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు ఐకేపీ మహిళా సంఘాల ద్వారా ఇళ్ళను నిర్మింపజేసి, ఆ తరువాత బిల్లులను మహిళా సంఘాలకు అందించేలా చొరవ చూపాలని అన్నారు. కనిష్టంగా 400 స్క్వేర్ ఫీట్లు, గరిష్టంగా 600 స్క్వేర్ ఫీట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు. సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని, రేషన్ డీలర్ల ఖాళీలను నెల రోజుల్లోపు పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, అన్ని రేషన్ దుకాణాలకు సరైన నిష్పత్తిలో కోటా కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల ఇబ్బందులు పడిన రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెచ్చిందని అన్నారు.ఈ నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని,మండల,గ్రామ స్థాయిలో రైతులతో సదస్సుల నిర్వహణ కోసం నిర్ణీత షెడ్యూల్ ఖరారు చేసుకోవాలని సూచించారు.కుల,ఆదాయ,జన,మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా రెండు రోజుల్లోపు వాటిని అందించాలని,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ పక్షం రోజుల్లో మంజూరీలు తెలిపేలా చూడాలన్నారు.ఇందిరమ్మ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందేలా ఇంటింటి సర్వే ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర వ్యవసాయ,రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాల్కొండలో మంత్రి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ







**కబురు న్యూస్,నిజామాబాద్ బాల్కొండ,ఏప్రిల్ 16 :** బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం భీమ్ గల్ పట్టణంలోని సహస్ర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కులు పంపిణీ చేశారు.ఆయా మండలాలకు చెందిన 867 మందికి ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల విలువ చేసే చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి జూపల్లి ప్రస్తావిస్తూ,అర్హులైన ప్రతి ఒక్కరూ వాటి ద్వారా లబ్ది పొందేలా చూడాలని అధికారులకు సూచించారు.కాగా,ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని,యోగా,వ్యాయామానికి తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయిస్తూ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని మంత్రి జూపల్లి హితవు పలికారు.అనవసర ఆడంబరాలకు పోయి వేడుకల పేరుతో కష్టార్జితాన్ని వృధా చేసుకోకూడని,నిష్ణాతులైన ఉపాధ్యాయులు,నాణ్యమైన బోధన అందిస్తున్న ప్రభుత్వ బడులలో పిల్లలను చదివిస్తూ డబ్బులను ఆదా చేసుకోవాలని జాగ్రత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్,స్థానిక అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే షకీల్ ను పరామర్శించిన మాజీ మంత్రి కేటీఆర్...



**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 16..** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. కొంత కాలం క్రితం షకీల్ అమ్మ మరణించడంతో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో గల షకీల్ నివాసానికి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేసి షకీల్ ఆమెర్ అయేషా ఫాతిమా లను పరామర్శించారు. షకీల్ ను ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన...




**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 16..** బోధన్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను అగ్నిమాపక శాఖ అధికారులు సందర్శించి ఆసుపత్రి మేనేజ్ మెంట్ అగ్ని ప్రమాదాల నివారణకు పాటించాల్సిన చర్యల గురించి బోధన్ అగ్నిమాపక కేంద్రఇంచార్జి అధికారి బి.శ్రీనివాస్ సూచించారు. డాక్టర్లు, నర్సులు ఇతర సిబ్బంది కి అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ఎలా ఎదురుక్కోవాలో రోగులను సురక్షితంగా ఎలా తరలించాలో ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఏ.సి.విద్యుత్ ఉపకారణాలలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా క్రమం తప్పకుండా పరిక్షిస్తూ వుండాలని తెలిపారు.బోధన్ మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నివారణ చర్యల గురించి మున్సిపల్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నర్సయ్య, వారిస్ అహ్మద్, వంశీకృష్ణ రెడ్డి, గంగారాం పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును కలిసిన వరంగల్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ)యూనియన్ నాయకులు



**వరంగల్, కబురు న్యూస్, ప్రతినిధి, ఏప్రిల్ 16:** డెబ్బై ఏండ్ల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ కమిటి వరంగల్ జిల్లా శాఖ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు శ్రీరాం రాంచందర్ ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ మట్టా దర్గా ప్రసాద్ కోఆర్డి నేషన్లో గురువారం రోజు ఓసిటీ లోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ గారిని మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన కార్యవర్గ సభ్యులు ఆయనకు బోకే ఇచ్చి అభినందనలను స్వీకరించారు.నూతనంగా ఎన్నికైనా కమిటీకి మాజీ ఎంఎల్సీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదురొంటున్న సమస్యలపై మంత్రి కొండా సురేఖ సహకారం తో పరిష్కించాలని ఆయనకు విజ్ఞప్తి చేసారు .అధ్యక్షులు శ్రీరాం రాంచందర్. జనరల్ సెక్రటరీ మట్టా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా వరంగల్ తూర్పులో జర్నలిస్టుల సమస్యలు అంతా ఇంతా కాదని వారి సమస్యల్లో అతి ముఖ్యంగా అంతా సిద్దంగా ఉన్నా డబుల్ బెడ్ రూమ్ల పై దృష్టి సారించాలని అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్ విజ్ఞప్తి చేయగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు సానుకూలంగా స్పందించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు త్వరలో సమస్యలకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నూతనంగా ఎన్నికైనా అధ్యక్షులు శ్రీరాం రాంచందర్,ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ లు జన్ను స్వామి,కూర్ల వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి బొమ్మగాని సతీష్ గౌడ్,చింతనూరి రాజు లతో పాటు కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి అక్రమ్, ఎండి హుస్సేన్ పాషా, మరియు యూనియన్ సభ్యులు కందుల శ్రీధర్, కుక్కమూడి గణేష్, సిద్దోజు నితీష్, దైనంపెల్లి చైతన్య,పారిజాతం సంతోష్ కుమార్,బాలాజీ, రమేష్ పెంచకం నరసయ్య. పాలడుగుల సురేందర్,మహేష్,బొల్లు రమేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు మాజీ ఎంఎల్సీ కొండా మురళీధర్ రావు.

## శక్కర్ నగర్ లో పేకాట రాయుళ్ల అరెస్టు...



**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 16..** బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో పేకాట రాయుళ్లను పట్టుకున్నట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. వివరాల ప్రకారం రైల్వే స్టేషన్ సమీపంలో గల చెట్ల పొదల్లో 5 గురు వ్యక్తులు పేకాట అడుతున్నారనే సమాచారంతో ఎస్ఐ భాస్కర్, సిబ్బందితో కలిసి దాడులు చేయడం జరిగిందని సీఐ పేర్కొన్నారు. దాడులలో 5 గురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3100 రూపాయలు నగదు, 5 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో ను సీజ్ చేయడం జరిగిందన్నారు.

# ఫ్యూచర్ లైన్ లో గ్రాడ్యుయేషన్ డే

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, ఏప్రిల్ 16 :**
నగరంలోని ఆర్యనగర్ లో ఉన్న ఫ్యూచర్ లైన్ ప్రీ ప్రైమరీ స్కూల్ లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసుకొని ప్రైమరీ ఎడ్యుకేషన్ లోకి అడుగుపెడుతున్న చిన్నారులకు స్కూల్ డైరెక్టర్ ప్రియాంక సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. విద్యా జీవితంలో ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీ ఎడ్యుకేషన్ లోకి ప్రవేశించడమంటే మొదటి మెట్టు నుంచి రెండో మెట్టుకు చేరుకోవడం వంటిదని, విద్యార్థులు క్రమశిక్షణతో ఏకాగ్రతతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీచర్లు లావణ్య, సంధ్య, మాధవి, సునీత తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి రోజు మైనర్ స్పెషల్ డ్రైవ్

**– పట్టుబడితే తల్లిదండ్రులకు లేదా వాహన యజమానికి మూడేళ్ల జైలు రూ.25వేల జరిమానా**
**– సీపీ సాయిచైతన్య వెల్లడి...**

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 16 :**
పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇక నుంచి ప్రతి రోజూ 'మైనర్ స్పెషల్ డ్రైవ్' నిర్వహించనున్నట్లు సీపీ పోతరాజు సాయిచైతన్య బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.మైనర్లు వాహనాలు నడుతూ పట్టుబడితే,పోలీసులే వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి జరినామా వేసేవారని,మైనర్ డ్రైవింగ్ ను అరికట్టేందుకు,ఇక నుంచి కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.మైనర్లు వాహనాలు నడపడం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,ఇకముందు మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లిదండ్రులకు లేదా వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష,రూ.25వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.వాహనం నడుపుతూ పట్టుబడిన మైనర్ తనకు 25 ఏళ్లు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అర్హుడు కాదని,వాహనం రిజిస్ట్రేషన్ ను సంవత్సరం వరకు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.



# 24న జిల్లా కబడ్డీ సంఘ కార్యవర్గ సమావేశం

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,ఏప్రిల్ 16:**
నిజామాబాద్ జిల్లా కబడ్డీ సంఘ అధ్యక్షులు ఏ.లింగయ్య అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఈనెల 24న ఉదయం 11 గంటలకు ముప్కాల్ భూదేవి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ సంఘం ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

**ఎజెండా అంశాలు.**

2023 - 2024 సంవత్సర కాలంలో వివిధ కేటగిరీలలో విజేతలుగా నిలిచిన అసోసియేషన్ అండ్ ఎస్జీఎఫ్ కబడ్డీ క్రీడాకారులను సన్మానించుకొనుట.జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలోని కబడ్డీ క్రీడాకారుల సౌకర్యార్థం మరొక కబడ్డీ మ్యాటును కొనాలనే విషయంలో అభిప్రాయ సేకరణ. అలాగే అధ్యక్షుల అనుమతితో వివిధ మండలాలను పటిష్టము చేయుటకు తగు చర్యలు తీసుకొవడము జిల్లా కబడ్డీ సంఘ రేఫరీసు బోర్డును ఏర్పాటు చేసుకునుట.అలాగే జిల్లాలో కబడ్డీ పట్ల ఆసక్తి ఉన్నా పీడీలు,పీఈటీలకు రిఫ్రెషర్ కోర్స్ జిల్లా కబడ్డీ సంఘం పక్షాన అందించాలని చర్చించనున్నట్లు తెలిపారు.



# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

**– ఇందిరమ్మ ఇళ్లకు భూమి పజ**

**కబురు న్యూస్ భీమదేవరపల్లి ఏప్రిల్ 16:**
హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా 60 శాతం సబ్సిడీతో మొదటిసారి జిల్లాలో సంచార చేపల విక్రయ వాహనాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యతో సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలో సురుగూరి మమత ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సన్నవడ్లకు పేమెంట్ పూర్తి చేశామన్నారు. ఈ సంవత్సరం కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రైతు పండించిన ధాన్యాన్ని బయట అమ్ముకోకుండా ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామన్నారు. తెలంగాణ ప్రతి పేద బిడ్డ సన్న బియ్యం తింటున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్, రైతులకు రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ కార్యక్రమాలను పూర్తి చేశామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగినదని అన్నారు. ప్రతి గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడ బియ్యం తీసుకునేలా చేశామన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఫిష్ వెహికల్, సోలార్ అందిస్తున్నామన్నారు. దేవాదాల ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నీళ్లు, గౌరవెల్లి కాల్వలు పూర్తిచేసి నీరు అందిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తిచేసి పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేస్తామన్నారు.ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జంక్షన్ అభివృద్ధి చేస్తామన్నారు. వంగరకు ఎంపీ బండి సంజయ్ సహకారంతో నవోదయ పాఠశాల తీసుకొస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. వంగరలో ఈజీఎస్ కార్యక్రమాలు తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ సమస్య వచ్చినా గ్రామ కార్యదర్శి నుండి జిల్లా అధికారి ద్వారా నా దృష్టికి తీసుకురావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చిట్కూరి ఐలయ్య, ఆదరి రవీందర్, గజ్జెల రమేష్, మీసా మహేష్, గట్టు ప్రభాకర్, డబ్బా శంకర్, మాచర్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.





# వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్యా




**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 16**
కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ప్రత్యేక కోటా కేటాయించాలని రాష్ట్ర వికలాంగుల ఉపాధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ ,ప్రధాన కార్యదర్శి అడివయ్య అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలోని రోడ్డు భవనాల అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, హామీల అమలు కొరకు ఈనెల 26న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు, ధర్నాకు డివిజన్లోని వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాధర్ చారి, గంగాధర్, గంగారం ,సంగీత, సంగప్ప, వినోద్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తి
## తొలిసారి ఇతర రాష్ట్రాల్లో సింగరేణి తవ్వకాలు.

**కబురు న్యూస్ హైదరాబాద్ ఏప్రిల్ 16:**
సింగరేణి సంస్థ 13 దశాబ్దాల చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోంది. ఎన్నో ఏళ్లుగా ఈ సంస్థ ఎదురుచూసిన ఒడిశా రాష్ట్రం నైనీ ప్రాంతంలో కొత్త గనిలో బొగ్గు తవ్వకాలను బుధవారం ప్రారంభిస్తోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వర్చువల్‌గా నైనీని ప్రారంభించనున్నారని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ 'ఈనాడు'కు తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణకే పరిమితమైన సింగరేణి ఇప్పుడు నైనీ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని చరిత్రాత్మక ఘట్టంగా ఆయన పేర్కొన్నారు. ఈ గనిని 2016 మే నెలలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ల సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వి తీయటానికి అవకాశం ఉంది. ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి కోటి టన్నుల చొప్పున రాబోయే 38 సంవత్సరాల పాటు ఈ గని నుంచి బొగ్గు తవ్వి తీయనున్నారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఉపరితల గనుల కన్నా ఇదే అతి పెద్దదవుతుంది. తెలంగాణలో ప్రస్తుతం ఉపరితల గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల మట్టి తొలగిస్తుండగా నైనీలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర టన్నులు మట్టి తీస్తే సరిపోతుంది. ఈ గని సింగరేణికి లాభదాయకమైందని అధికారులు భావిస్తున్నారు. మేలైన జీ-10 రకం బొగ్గు లభిస్తుందని అంచనా. బొగ్గు తవ్వకానికి, రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్టులను అప్పగించారు. అక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ అనే ప్రాంతంలోని రైల్వేయార్డుకు రవాణా చేసి, అక్కడి నుంచి వినియోగదారులకు పంపనున్నారు. ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2,255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1,935 ఎకరాలు అటవీ, 320 ఎకరాలు ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.



# ఎన్కౌంటర్లో ఇద్దరు నక్సలైట్ మృతి

**కబురు న్యూస్ ఛత్తీస్గఢ్,ప్రత్యేక ,ఏప్రిల్ 16:**
ఛత్తీస్గఢ్ లో మావోయిస్టులకు భద్రతా దళాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టు అగ్రనేతలు ఇద్దరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కొండగావ్-నారాయణుర్ సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో మంగళవారం సాయంత్రం కొండగావు చెందిన రిజర్వ్ గార్డ్, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే ఎదురు కాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్రాజ్ తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో రెండు మృతదేహాలు, ఏకే-47 తుపాకీని బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతులు మావోయిస్టుల కమాండర్, తూర్పు బస్తర్ డివిజన్ సభ్యుడు హల్దార్, ఏరియా కమిటీ సభ్యుడు రమేగా గుర్తించినట్లు చెప్పారు. హల్దార్, రమే తలలపై రూ.8 లక్షలు, రూ.5 లక్షల రివార్డు ఉన్నటు తెలిపారు.

# సూది లేని ఇంజెక్షన్!
## ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్న వైద్యులు

**కబురు న్యూస్ బెంగళూరు ఏప్రిల్ 16.**
ఇంజెక్షన్‌పై ఉన్న భయంతో చాలా మంది చికిత్సకు వెనుకంజ వేస్తారు. ట్రిపనోఫోబియాగా వ్యవహరించే ఈ సమస్యను ప్రపంచ వ్యాప్తంగా 50% పిల్లలు, 30% పెద్దలు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారి కోసమే సూది లేని ఇంజెక్షన్లను తీసుకొస్తున్నామని 'ఇంటెగ్రి మెడికల్' సంస్థ ప్రకటించింది. బెంగళూరులో మంగళవారం నిర్వహించిన ఓ సమావేశంలో సంస్థ ప్రతినిధులు స్కాట్ మెక్‌ఫార్లాండ్, అంకుర్ నాయక్, సర్వేష్ ముతా, మార్క్‌టిమ్‌లు సంబంధిత వివరాలు వెల్లడించారు.

# కేంద్రం చొరవతో హజ్ పోర్టల్‌ను మళ్లీ తెరవనున్న సౌదీ అరేబియా

**- 10,000 మందికి అవకాశం.**

**కబురు న్యూస్ ఢిల్లీ ,ఏప్రిల్ 16:**
భారతదేశపు ప్రైవేటు హజ్ కోటాలో ఈ ఏడాది సౌదీ అరేబియా కోతలు పెడుతోందని ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. కేంద్రం చొరవతో భారతీయ యాత్రికుల సౌకర్యం కోసం సౌదీ తన హజ్ పోర్టల్‌ను (నుసుక్ పోర్టల్) మరోసారి తెరిచేందుకు అంగీకరించింది. దాదాపు 10,000 మంది భారతీయులకే అవకాశం కల్పించే ఈ హజ్ పోర్టల్‌ను కంబైన్డ్ హజ్ గ్రూప్ ఆపరేటర్స్ (సీహెచ్‌జీవో) కోసం తెరిచినట్లు కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంగళవారం వెల్లడించింది. సీహెచ్‌జీవోలు ఎటువంటి జాప్యం చేయకుండా వెంటనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించింది. సౌదీ అధికారులు పలుమార్లు గడువులు విధించి పదే పదే హెచ్చరించినా.. భారత్‌లోని ఆపరేటర్లు మీనా క్యాంపులు, బస, ప్రయాణ ఏర్పాట్లకు అవసరమైన కాంట్రాక్టులను సకాలంలో పూర్తిచేయడంలో విఫలమైనట్లు కేంద్రం చెబుతోంది. ఈ పరిస్థితుల్లో తాము జోక్యం చేసుకొని సౌదీ హజ్ మంత్రిత్వశాఖతో చర్చలు జరపడంతో 10,000 మందికి అవకాశం కల్పించేలా హజ్ పోర్టల్‌ను తిరిగి తెరవనున్నట్లు తెలిపింది.
గందరగోళంలో 52,000 స్లాట్లు భారత్ నుంచి హజ్‌కు వెళ్లేవారికి సాధారణంగా కేటాయించే 1,75,025 యాత్రికుల కోటా ఏర్పాట్లను హజ్ కమిటీల ద్వారా మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది. ఈ ఏడాది ఆ కోటాను 1,22,518కి పరిమితం చేసి, మిగతా 52,507 యాత్రికుల కోటాను ప్రైవేట్ టూర్ ఆపరేటర్లకు సౌదీ అధికారులు కేటాయించారు. మారిన సౌదీ అరేబియా నిబంధనల మేరకు మన దేశంలోని 800కు పైగా టూర్ ఆపరేటర్లను 26 చట్టబద్ధమైన సీహెచ్‌జీవోలుగా కేంద్రం వర్గీకరించింది. సౌదీ విధించిన గడువులోపు తమ ప్రక్రియలను పూర్తిచేసుకోవడంలో ఈ గ్రూపులు విఫలమవడంతోనే జోక్యం చేసుకోవాల్సి వచ్చినట్లు కేంద్రం చెబుతోంది. భారత్‌కు చెందిన దాదాపు 52,000 మంది హజ్ యాత్రికుల పరిస్థితి ఇప్పుడు గందరగోళంలో పడింది.



# ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**
**- రామగుండం పోలీస్ కమీషనరేట్ లో మెగా హెల్త్ క్యాంప్..**







**కబురు న్యూస్ గోదావరిఖని ఏప్రిల్ 16:** నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డ్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రేని హాస్పిటల్ కరీంనగర్, కేర్ హాస్పిటల్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరిఖని, మాక్స్ విజన్ వరంగల్, మంచిర్యాల ప్రభుత్వం హాస్పిటల్ డాక్టర్ సునీల్, సైకియాట్రిస్ట్ సౌజన్యంతో ఏర్పాటు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, సిపిఆర్ స్పెషలిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచన మేరకు షుగర్, ఈసిజీ, 2డిఇకో, సిఎఫ్టి, కంటి, దంతలకు సంబందించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలి అనేది స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి తెలియజేశారు. సిపి కూడా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని చేశారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బందిలో ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా వుండాలని, ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగా చేయడంతో పాటు రోజు వారి జీవితంలో ఆహారపు అలవాట్లలో మార్పు అవరసమని, పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని, సిబ్బంది రక్షణ, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులకు ఉందని , ఈ వైద్య శిబిరంలో సహకరించిన రేని కరీంనగర్, కేర్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ కరీంనగర్, మాక్స్ విషన్ వరంగల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ తోపాటు ఎసిపిలు, ఆర్ఐ లు, ఇన్స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్.ఎస్.ఐలు ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, రెనీ హాస్పిటల్ - కరీంనగర్ డాక్టర్ రవి కుమార్ - సీటీవీఎస్ సర్జన్, డాక్టర్ లతీష్ రెడ్డి - క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డాక్టర్ కె.సునీల్ కుమార్ - సైకియాట్రిస్ట్, డాక్టర్ థరోన్ అత్యవసర వైద్యుడు, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సీసీపీర్, కేర్ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ ముఖేష్ - కార్డియాలజిస్ట్, డాక్టర్ రమేష్ - న్యూరాలజిస్ట్, డాక్టర్ మధు - ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ ఫరూక్ - జనరల్ ఫిజిషియన్, డాక్టర్ ఫరియా - గైనకాలజిస్ట్, మిస్టర్ లక్ష్మణ్ - సీపీఆర్ స్పెషలిస్ట్, మిస్టర్ కిరణ్ - హెచ్ఓడీ, కేర్ హాస్పిటల్, డెంటల్ హాస్పిటల్ - గోదావరిఖని డాక్టర్ శ్రీకాంత్ - డెంటల్ స్పెషలిస్ట్, మాక్స్ విజన్ - వరంగల్డా క్టర్ నవీన్ - ఆప్తాల్మాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 20000/- ఇరువై వేలు 50 కిలోల బియ్యం అందజేసి ఔదార్యం సాటుకున్న అమ్మ ఫౌండేషన్



**కబురు న్యూస్ వీణవంక ఏప్రిల్ 16** కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యక్షగాన కళాకారుడు కర్రె నర్సయ్య గత తొమ్మిది రోజుల క్రితం మరణించినాడు అట్టి విషయాన్ని గమనించిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా దాతల సహాయం కోరగా స్పందించిన దాతలు 20000/-వేల రూపాయల వరకు ఫోన్ పే మరియు గూగుల్ పే ద్వారా ఆర్థిక సహకారం అందించినారు. 20,000/-వేల రూపాయలు మరియు అమ్మ ఫౌండేషన్ వారు 50 కిలోల బియ్యం ఈరోజు మృతుడి కుటుంబానికి వారి కుమారులు కర్రె శ్రీనివాస్, కర్రె శ్రీకాంత్ లకు అందజేసి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము ప్రింట్ & ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ద్వారా ఎప్పుడు సహాయం కోరిన స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, సలహాదారుడు లోకిని శ్రీనివాస్ ,సభ్యులు కెమెరామెన్ గంథం సుమన్, దూలం సురేష్ గౌడ్ ,కర్రె సతీష్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్లో ఇద్దరు నక్సలైట్స్ మృతి



**కబురు న్యూస్ ఛత్తీస్గఢ్, ప్రత్యేక,ఏప్రిల్ 16:** ఛత్తీస్గఢ్ లో మావోయిస్టులకు భద్రతా దళాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టు అగ్రనేతలు ఇద్దరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కొండగావ్-నారాయణపూర్ సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో మంగళవారం సాయంత్రం కొండగావు చెందిన రిజర్వ్ గార్డ్, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే ఎదురు కాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్రాజ్ తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో రెండు మృతదేహాలు, ఏకే-47 తుపాకీని బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతులు మావోయిస్టుల కమాండర్, తూర్పు బస్తర్ డివిజన్ సభ్యుడు హల్దార్, ఏరియా కమిటీ సభ్యుడు రమేగా గుర్తించినట్లు చెప్పారు. హల్దార్, రమే తలలపై రూ.8 లక్షలు, రూ.5 లక్షల రివార్డు ఉన్నటు తెలిపారు.

## శ్రీ భూనీల సమేత మానేటి రంగనాయక బ్రహ్మోత్సవాల్లో తెప్పోత్సవం



**కబురు న్యూస్-కరీంనగర్:** నీరుకుల్లా వేగురుపల్లి గ్రామాల మధ్యలో మానేటి నది తీరాన వెలిసిన శ్రీ మానేటి రంగనాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో పదవరోజు పురస్కరించుకొని తెప్పోత్సవం జరిగింది. ఉదయం స్థాపిత దేవతారాధన, నిత్యాహవనం బలిహరణం, రాత్రి కూడా నిత్యావనం బలిహరణం జరిగాయి. ఈ తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విజయవాడ ఇంద్రకీలాద్రిలోని కృష్ణానదిలో అమ్మవారికి, భద్రాచలంలో గోదావరి నదిలో రాముడికి, బాసరలో సరస్వతీ దేవికి తెప్పోత్సవం లాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కని విని ఎరుగని రీతిలో మానేటి నది జలాల్లో ఈ తెప్పోత్సవం జరిగింది. ఈ తెప్పోత్సవంలో హంస వాహనం పై శ్రీదేవి భూదేవి సహితుడై స్వామి వారు మానేటి నది జలాల్లో విహరించారు. తెప్పోత్సవంలో వేణు మాధవాచార్యులు , ఆలయ అర్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు, గోవర్ధనగిరి రాజ్ కుమార్ ఆచార్యులు పాల్గొన్నారు. భజన మండలి ఆధ్వర్యంలో భక్తుల భజన కార్యక్రమం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాల్లో ఆలయ ఆస్థాన పురోహితులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు, గోవర్ధనగిరి రాజ్ కుమార్ ఆచార్యులు, వేణుమాధవాచార్యులు, గోవర్ధనగిరి మనోజ్, ఆలయ ఈవో శంకర్, క్లర్కు ప్రవీణ్, ముద్దసాని పెరుమారెడ్డి, సత్యనారాయణ రెడ్డి,నీరుకుల్లా మాజీ సర్పంచ్ విజేందర్, మాజీ ఉపసర్పంచ్ అడ్డగుంట రవీందర్ , ఆలయ కమిటీ సత్యనారాయణ, ధర్మారెడ్డి మహేందర్ రెడ్డి, దామోదర్, గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది . గురువారం రథోత్సవం, మధ్యాహ్నం చక్రస్నానం కు ఏర్పాట్లు తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామికి, అన్నవరం లో సత్యనారాయణ స్వామికి ఏ విధంగా ఏర్పాట్లు జరుగుతాయో ఇక్కడ కూడా అలాంటి ఏర్పాట్లే ఆలయ కమిటీ చేపించడం జరిగింది. పెరమాండ్లు, అయ్యవార్ల చక్రస్నానాలు అయిపోయిన తర్వాత భక్తుల కూడా చక్రస్నానానికి అవకాశం కల్పించడం జరిగింది. నాగవల్లి ,ఏకాంత సేవ జరుగుతుందని , నాగవల్లి ఏకాంత సేవలతో ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు మరియు గోవర్ధనగిరి రాజకుమార్ ఆచార్య తెలిపారు. స్వామివారి దర్శనం చేసుకోవడానికి విచ్చేసిన వారందరికీ కూడా అన్నదానం కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.

## ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...

**కబురు న్యూస్ పెద్దపల్లి జిల్లా కమన్ పూర్ ఏప్రిల్ 16:**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో వేసవికాలంలో బ్యాంకు, హాస్పిటల్, ఇతర పనుల రీత్యా మండల కేంద్రానికి వచ్చే చుట్టుపక్కల గ్రామాల ప్రజల దాహార్తి తీర్చడానికి స్థానిక ఎస్ బి ఐ బ్యాంక్ ఆవరణలో చలివేంద్రం, అంబలి, మజ్జిగ, పంపిణీ కేంద్రాన్ని బుధవారం కమాన్ పూర్ లో ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ బి. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ యొక్క చలి వేంద్రానికి ఫ్రిడ్జ్ ను తాటికొండ సుదర్శనం జ్ఞాపకార్థం వారి కుటుంభ సభ్యులు అందజేశారు. ప్రతి నిత్యం చలివేంద్రం లో మధ్యాహ్నం అంబలి పంపిణి చేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంగపెల్లి సతీష్, బిజెపి సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, జంగపల్లి అజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు సత్యనారాయణ,అనవేన లక్ష్మీరాజం , ఛత్రపతి యువసేన నాయకులు మల్యాల శేఖర్, కొత్తపల్లి సతీష్, గోపు పర్వతాలు, సంతోష్ , చందు ,రాజు, తదితరులు , అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లోనీ ఈడి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి

**కబురు న్యూస్ సంగారెడ్డి ఏప్రిల్ 16:**

**- సీనియర్ కాంగ్రెస్ నేత విహెచ్ తో కలిసి పాల్గొన్న టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**







కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు వ్యతిరేకంగా హైదరాబాద్ లోని ఈడి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన నిరసన దీక్షలో టిజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత విహెచ్ హనుమంతరావు తో కలిసి, నిర్మలా జగ్గారెడ్డి ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఈడీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసులను పెడుతూ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. వారిపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నాదని విమర్శించారు. ఇప్పటికైనా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై పెట్టిన అక్రమ కేసుల ఎత్తివేయాలని, లేనియెడల దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేపడతామని నిర్మలా జగ్గారెడ్డి హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ కవిత నివాసానికి బంజారా ధర్మ గురువు దేవి భక్తి శేఖర్ గారు (పౌరాదేవి)



ఈరోజు హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవిత గారు మహారాజ్ గారిని ముఖ్య అతిథిగా వారి నివాసంలో బంజారా సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం మహారాజ్ గారి సుభాహస్తములచే మహ భోగ్ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు,సేవాలాల్ ధర్మ ప్రచారక్ ప్రేమ్ మహారాజ్,మాజీ ఎంపీ కవిత,మాజీ ఎమ్మెల్యే చంద్రవతి, హరిప్రియ నాయక్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు,వాల్య నాయక్, రాంబల్ నాయక్, రామచంద్ర నాయక్, రూప్ సింగ్, పలువురు బంజారా మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఇరకాటంలో పెట్టాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం

– కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్, పట్టణ అద్యక్షులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్




కబురు న్యూస్ గోదావరిఖని ఏప్రిల్ 16:
నేషనల్ హెరాల్డ్ పేరిట కాంగ్రెస్ పార్టీ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని బిజెపి ప్రభుత్వం ఇరకాటంలో పెట్టాలని చూస్తుందనీ కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్, పట్టణ అద్యక్షులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్ ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక 1938లో నెహ్రూ స్థాపించడం జరిగిందని, ఆర్థిక ఇబ్బందులతో ఆ పత్రిక 2008 లోనే మూతపడడం జరిగిందని వెల్లడించారు. కానీ నేషనల్ హెరాల్డ్ కేసును 2012లో బీజేపీ నాయకులు సుబ్రహ్మణ్యస్వామి వేసి గత 12 సంవత్సరాలుగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీనీ ఇరాకటంలో పెడుతూ వస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ నాయకత్వంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా మూతపడిన పత్రికపై రాజకీయం చేస్తూ నేషనల్ హెరాల్డ్ పై కేసు నమోదు చేయడం జరిగిందని, అంతేకాకుండా ఇటీవల రాహుల్ గాంధీ పేరును ఛార్జ్ షీట్ లో చేర్చడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలుపడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీటి బాలరాజు,అల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలి




– ఖని ఏసీపీ రమేష్

కబురు న్యూస్ గోదావరిఖని 16:
అగ్ని వీర్ రిక్రూట్ మెంట్ టెస్టులో ఉత్తీర్ణతను సాధించేందుకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. గోదావరిఖని సీఈఆర్ క్లబ్ లో అగ్ని వీర్ ఆర్మీ రిక్యూమెంట్ ఫిజికల్, రాత పరీక్షకు సన్నదం అయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణలో భాగంగా బుధవారం స్టడీ మెటీరియల్ ను ఏసీపీ రమేష్, ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ వింగ్‌లోకి రిక్రూట్‌మెంట్ కోసం జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష, దేహదారుద్య శిక్షణను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్టేడియంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్, మెడికల్, ఇతర ఫిజికల్ టెస్టులు అర్హత సాధించడానికి అన్ని రకాల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అదేవిదంగా రాత పరీక్షల కోసం శిక్షణ ఇస్తామన్నారు దీన్ని సద్వినియోగం చేసుకోని ఉద్యోగ సాధనకై పట్టుదలతో నిరంతర శ్రమతో కష్టపడి అందరు ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉద్యోగాలు సాదించాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఇంచార్జి మహిపాల్‌రెడ్డి, టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు.

# కోల్‌బెల్ట్ ప్రాంత అభివృద్ధికి డీఎంఎఫ్‌టీ నిధుల విడుదల చేయాలి

– ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసిన ఎమ్మెల్యేలు

కబురు న్యూస్‌గోదావరిఖని ఏప్రిల్ 16:
కోల్‌బెల్ట్ ప్రాంతంలోని అభివృద్ధి పనుల కోసం అవసరమైన డీఎంఎఫ్టీ నిధుల తక్షణ విడుదలను కోరుతూ బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని రామగుండం ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజ్ ఠాకూర్ తో పాటు ఇతర ప్రాంతాల ప్రజాప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు



మాట్లాడుతూ కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో మైనింగ్ కారణంగా ప్రజల ఆరోగ్యంపై, జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడుతోందని, స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు, మంచినీటి సరఫరా, రహదారి, ఆరోగ్యశిబిరాలు, విద్యా సౌకర్యాలు కల్పించేందుకు డీఎంఎఫ్టీ నిధులు అత్యంత కీలకమని ఇప్పటికే నిధులు మంజూరైనా విడుదల విషయంలో ఆలస్యం జరుగుతోందని, వెంటనే విడుదల చేసి అభివృద్ధి పనులకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ ప్రత్యేకంగా మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యత. సంబంధిత శాఖలతో చర్చించి, త్వరితగతిన నిధుల విడుదల జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనింగ్ శాఖ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్‌లు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

– విద్యార్థులను అభినందించిన సిఐ రమేష్

కబురు న్యూస్ ఎలుకతూర్తి ఏప్రిల్ 16:
జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ ?ఐ.ఎన్.టి.ఎస్.ఓ) లో ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో విద్యార్థిని చిదురాల హారిక గ్రాండ్ ప్రైజ్ లాప్ టాప్, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ను గెలుచుకుంది. జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో వేముల ఆర్యన్ రెండవ స్థానంలో పిట్టల రిత్విక్, మూడో స్థానంలో రావుల మేఘన శ్రీ, నాలుగు స్థానంలో కొత్తపల్లి హర్షిత, ఐదో స్థానంలో పానుగంటి పూజ, గుర్రం పూర్వితేజ లు గోల్డ్ మెడల్స్, బహుమతులు, సర్టిఫికేట్లు సాధించారు. ఈ



ఒలింపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పాకాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించి బహుమతులను, గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకెళ్లాలని సూచించారు.క్రమశిక్షణతో శ్రమిస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక విద్యా విధానాలకు అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించడంలో శ్రీ చైతన్య ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఇలాంటి పోటీలు విద్యార్థులు మేధొవికాసానికి ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, డీన్ రజనీకాంత్, సీ ఇంచార్జ్ మధు, ప్రైమరీ ఇంచార్జ్ గౌసియా, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ ప్రతిమ, ఒలింపియాడ్స్ ఇంచార్జులు కావ్యశ్రీ, హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై ఈ నెల 30వరకు మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి కలెక్టర్ క్రాంతి వల్లూరు.

కబురు న్యూస్ సంగారెడ్డి ఏప్రిల్ 16:
భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు.కలెక్టరేట్లోనీ సమావేశ మందిరంలో భూ భారతి చట్టం పై అదనపు కలెక్టర్ మాధురి ( రెవెన్యూ)ఆర్డీవోలు, తాహసిల్దార్లతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో నోటీసు విధానాన్ని అమలు చేయాలని పక్కగా ఉందన్నారు.కొనుగోలు, అమ్మకం దారునికి, మ్యుటేషన్ సందర్భంలో నోటీసు విధానాన్ని అమలు చేయాలన్నారు.నోటీసు అమలు చేశాక అభ్యంతరాలు ఉంటే పలువురి వాదనలు విని పోర్టల్ లో అప్లోడ్ చేసి పరిష్కరించాలన్నారు.భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్,



మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు.ఈ చట్టంపై ఈ నెల 30 వరకు మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు.ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్, డిఆర్ఓ పద్మజారాణి, రెవెన్యూ శాఖ అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వి.డి.సి ల ఆగడాలపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి

కబురు న్యూస్ ఏప్రిల్ 16:
సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చేతి వృత్తిదారుల గౌడ సంఘాల అఖిలపక్ష సమావేశంలో ప్రసంగించిన నాయకులు తాళ్ళరాంపూర్ లో గౌడ మహిళలను గుడిలోకి రాకుండా అడ్డుకున్న వారిని కఠినంగా శిక్షించాలి.ఈ సంఘటనపై అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు స్పందించాలి జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో గీతా వృత్తిదారులను గ్రామ బహిష్కరణ చేసిన వి.డి.సి కమిటీ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రోజు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కెంద్రంలో చేతి వృత్తిదారులు గౌడ సంఘాల అఖిల పక్ష సమావేశం కల్లుగీతా కార్మిక సంఘము రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జక్కే వీరస్వామిగౌడ్



మాట్లాడుతు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రోజు రోజుకు వి.డి.సి ల ఆగడాలు మితి మీరి పోతున్నాయని గ్రామ అభివృద్ధిపేరుతో కొందరు వృత్తి చేసుకునే కులాల ఆర్థిక ములాలపై దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్య%శీ%గా బహుజన కులాల ఆర్థికాభివృద్ధి తట్టుకోలేని కొన్ని అగ్రకులాల కుట్రలే దీనికి కారణం అని వీరస్వామిగౌడ్ మండి పడ్డారు.గ్రామంలోని గౌడ మహిళలను దేవాలయం లోకి రాకుండా అడ్డుకుని కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈత వనం తగలబెట్టి జీవనోపాధి లేకుండా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలల్లో వి.డి.సి కమిటీల పై చర్యలు తీసుకోవటం లేదంటే రాజకీయ నాయకుల అండదండలతో ఈ కమిటీలు నడుస్తున్నాయన్న అనుమానం కలుగుతోందని ఇప్పటి వరకు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ఖండిచకపోవటం అనుమానాలకు తావిస్తోదని ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోని గ్రామ గౌడ గీతా వృత్తిదారులకు న్యాయం చేయాలని కోరారు.లేదంటే వాళ్లకు న్యాయం జరిగే వరకు వాళ్లకు అండగా ఉంటామన్నారు.గౌడ సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటీ గ్రామాన్ని సందర్శించి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు ఈ కార్యక్రమంలో గీతా కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాలరాజ్ గౌడ్ ఇతర గౌడ సంఘాల నాయకులు ఐలి వెంకన్న గౌడ్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ అంబాల నారాయణ గౌడ్ మోర్ల ఏడుకొండలు గౌడ్ బూర మల్లూర్ గౌడ్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము సూర్యాపేట జిల్లా మహిళ అధ్యక్షురాలు రేసు స్వాతి గౌడ్ చేతి వృత్తి దారుల రాష్ట్ర నాయకులు కులవివక్ష పోరాట సంఘాల నాయకులు పలువురు పాల్గొని తాళ్ళ రాంపూర్ సంఘటనకు అందరు ఏకధాటిగా ముందుకు కదులుదామని పునరుద్ఘాటించారు.

# కొత్తపల్లి జంక్షన్ స్థల పరిశీలనా చెసిన... మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

కబురు న్యూస్ జమ్మికుంట ఏప్రిల్ 16:
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జంక్షన్ లలో ముఖ్యమైన జంక్షన్ కొత్తపల్లి జంక్షన్ అని, దీని ఏర్పాటు చేయబోతున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. బుధవారం కొత్తపల్లి జంక్షన్ ఏర్పాటు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఇల్లందకుంట, ధర్మారం, కొత్తపల్లి వెళ్ళు దారిలో ఉన్న ప్రధాన కూడలి కొత్తపల్లి కూడలి (జంక్షన్) అని, ప్రజలకు ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జంక్షన్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఇప్పటి వరకు 15లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన నిధులకై



సిడిఎంఏకు లేఖ పంపినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఇల్లందుకుంట సీతారామ చంద్ర స్వామి ఆలయానికి వెళ్ళే వారు, ధర్మారం వైపు వెళ్ళేవారు, కొత్తపల్లి వారికి ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా చూస్తామన్నారు. ఈ జంక్షన్ ను చూడగానే జమ్మికంట అభివృద్ధి తెలియాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, టి. పి. ఓ. శ్రీధర్, అర్ ఐ భాస్కర్ లతో పలువురు పాల్గొన్నారు.

# బంధం బలంగా ఉండాలంటే..
# ఒంటరితనం రావద్దు

## రష్మిక హాట్ కామెంట్స్



కబురు సినిమా ఏప్రిల్ 16:
ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

## డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను
# మళయాల నటి విన్సీ సోనీ అలోషియన్

కబురు సినిమా ఏప్రిల్ 16:



డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావరణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ- గతేదాది ఓ నివేదిక స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నటి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా
## ఓదెల-2పై శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్



కబురు సినిమా ఏప్రిల్ 16:
'ఓదెల 2' టీ-జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు.హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమా కోసం ప్రేక్షకులు ఎలా అయితే ఎదురు చూస్తారో.. 'ఓదెల 2' కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్ర ఓపెనింగ్స్ అదిరిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా. టీజర్, -ట్రైలర్స్ నాకు బాగా నచ్చాయి. అందరూ కలిసి చాలా మంచి సినిమా చేశారు. ఈ వేసవికి ఇదే బ్లాక్‌బస్టర్ అవుతుందని నా నమ్మకం అన్నారు.ఈ సినిమా, శివశక్తి పాత్ర నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం అని తమన్నా అన్నారు. ఈ చిత్రంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా ఇది అందరికీ నచ్చుతుంది. మీ స్పందన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అంది.

## క్రేజీ కాంబో.. థియేటర్స్ బద్దలే..!
## 45 మూవీ టీజర్ చూశారా.?


కబురు సినిమా ఏప్రిల్ 16:




శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "45". ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్ బ్యానర్ పై శ్రీమతి. ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా "45" సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనిర్మాత ఎం.రమేష్ రెడ్డి మాట్లాడుతూ - మా 45 మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ సినిమాను మేమంతా ఇష్టపడి, కష్టపడి చేశాం. మీ సపోర్ట్ మా మూవీకి కావాలి. ఇలాంటి కాన్సెప్ట్ సినిమా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటిదాకా రాలేదని చెప్పగలను. ఇప్పుడున్న సామాజిక పరిస్థితులకు 45 లాంటి మూవీ కావాలి. సనాతన ధర్మం గురించి ఈ చిత్రంలో అంశాలుంటాయి. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ తో 45 మూవీ ఆకట్టుకుంటుంది. ట్రైలర్ లాంచ్ లో మా మూవీ గురించి మరింత వివరంగా మాట్లాడుతాను. అన్నారు.దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ - 45 మూవీని శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టితో చేయడం సంతోషంగా ఉంది. శివరాజ్ కుమార్ గారికి కథ చెప్పినప్పుడు ఈ సినిమాకు నువ్వే డైరెక్షన్ చేయి అని ఎంకరేజ్ చేశారు. ఆయన మాటతోనే ఈ సినిమాకు దర్శకత్వం చేసే కాన్ఫిడెన్స్ వచ్చింది. శివరాజ్ కుమార్ గారు ఈ సినిమాలో ఒక కొత్త తరహా పాత్రలో కనిపిస్తారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకున్నా, ఎంతో సపోర్ట్ చేసి సినిమాలో నటించారు. ఉపేంద్ర గారిని ఎలాంటి పాత్రలోనైనా డైరెక్టర్స్ చూపించగలరు. ఆయన దర్శకులకే దర్శకుడు. 45 మూవీని మూవీని ముందుగా సీజీ, డైలాగ్స్, బీజీఎంతో సహా విజువలైజ్ చేసి, ఆ తర్వాత షూటింగ్ చేశాం. ఈ పద్ధతి వల్ల ఒక్క సీన్ కూడా వేస్టేజ్ ఉండదు , ప్రొడ్యూసర్స్ కు బడ్జెట్ ఆదా అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప దర్శకులు ఉన్నారు. వారు కూడా ఇలాంటి ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నా. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో స్క్రీన్ ప్లే పరంగా కొత్తదనంతో ఉండే చిత్రమిది. అన్నారు.

# హరిహరవీరమల్లు
# పవన్ యాక్షన్ సీన్స్


కబురు సినిమా ఏప్రిల్ 16:



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు- ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు. ఇందులో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె కూడా ఇటీ-వల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమాలోని ప్రతి అంశంలో పవన్ భాగమయ్యారని తెలిపారు. రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మే9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఏడాది చివరలో స్పిరిట్ సెట్స్‌లోకి ప్రభాస్

కబురు సినిమా ఏప్రిల్ 16:



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాతే సందీప్ రెడ్డి స్పిరిట్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ షూటింగ్ మొత్తం 120 రోజులకు పైగా జరగనుందని, అందులో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని సమాచారం. ఈ సినిమా కోసం ప్రభాస్ జిమ్‌లో తీవ్రంగా వర్కవుట్ చేస్తూ కొత్త లుక్‌ను సిద్ధం చేస్తున్నారట. ఇప్పటివరకూ చూడని ప్రత్యేకమైన లుక్‌లో ఆయన ఈ చిత్రంలో కనిపించనున్నట్లు- తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ఏ వార్త అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ షెడ్యూల్‌లో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని టాక్. తన లుక్ కోసం జిమ్‌లో వర్క్‌వుట్ చేయనున్నారట. ఇందులో ప్రభాస్ ఇప్పటివరకూ చూడని లుక్‌లో కనిపించనున్నట్లు- సమాచారం. తాజాగా యూఎస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సందీప్ వంగా మాట్లాడుతూ దీని షూటింగ్ అప్‌డేట్ పంచుకున్నారు. చిత్రీకరణ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలు పరిశీలిస్తున్నట్లు- తెలిపారు. సందీప్ వంగాకు సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ డైరెక్టర్ రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేయనున్నట్లు- తెలుస్తోంది. రామ్ చరణ్ 'పెద్ది' పూర్తయిన తర్వాత ఈ సినిమా ప్రారంభించ నున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం చరణ్ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com